జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 4 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 5

## ఎన్నికల కోడ్ అనంతరం గిరిజన సమస్యలు పరిష్కరిస్తాం: భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్



2 లో...



# రజకుల ఇళ్ల స్థలాల్లో... వసూల్ రాజాలు..

2 లో..

- స్థానికేతరులకు.. స్థలాలు లక్షల్లో అమ్మకాలు
- అమ్మకాలలో 10 మంది సూత్రధారులు
- రజక సంఘం ఆధ్వర్యంలో.. సంబంధిత అధికారులకు వినతిపత్రం

బట్టలకు ఉన్న మురికిని శుద్ధి చేసి నేటికీ బ్రతుకు వెళ్లదీస్తున్న రజకులు వీరు. నేటి వరకు నిలువ నీడ లేకపోవడంతో అధికారుల కాళ్లు మొక్కుతూ సాధించుకున్న ఇంటి స్థలాలలో కొందరు లబ్ధిదారులమంటూ వసూలు రాజాలుగా అవతారం ఎత్తారు. దీంతో గుట్టు చప్పుడు కాకుండా అర్హులైన లబ్ధిదారులను మరిచి స్థానికేతరులకు లక్షల్లో ఆ ఇళ్ల స్థలాలను దర్జాగా అమ్మేసుకున్నారు.

◆ చుంచుపల్లి, ప్రజాజ్యోతి



## చిన్నారిపై వీధి కుక్కల దాడి



2 లో.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



2 లో...



# గుంతల మయం.. గుండెల్లో భయం

- మరమ్మతులకు నోచుకోక ప్రయాణికులు ఇబ్బందులు
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- సింగరేణి అధికారుల నిర్లక్ష్యం..?

**టేకులపల్లి, ఫిబ్రవరి 3, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం నుంచి బోడు, పెట్రాంచెలక, మంగళ్ తండా, ఆంజనేయపాలెం గ్రామాల వద్ద గుంతల మయం గుండెల్లో భయం ఏర్పడుతుందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.గుంతలమయంగా మారిన రోడ్లతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. శిథిలమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టకపోవడంతో ఎదురుగా వచ్చే గుంతలను గుర్తించక ప్రమాదాల బారిన పడుతున్నారు.పలు చోట్ల రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. పెద్దపెద గుంతలు ఏర్పడి వాహనాల

మిగతా 2 లో...

## చిన్నారిపై వీధి కుక్కల దాడి

*టేకులపల్లి, ఫిబ్రవరి 3, ప్రజాజ్యోతి :*

వీధి కుక్కలు రోజురోజుకురెచ్చిపోతున్నాయి. నిత్యం ఏదో ఒక చోట చిన్నారులపై వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కల బెడద తీవ్రమైన సమస్యగా మారింది. తల్లిదండ్రులు, ముఖ్యంగా పిల్లలను బయటకు పంపేటప్పుడు హడలిపోతున్నారు. కేలోత్ యశ్వంత్ ఆడుకోవడానికి అంగన్వాడి కేంద్రం వద్దకు వెళుతున్న బాబుని ఇదే అదునుగా చూసుకొని ఒక వీధి కుక్క అకస్మాత్తుగా దాడి చేసింది. ఆ బాలుడిని తొడ భాగం నోటా కరుచుకోని ఈడుచుకు వెళ్లి దాడి చేయగా స్థానికులు గమనించి కుక్కని బెదరబెట్టిన వదలకపోవడంతో బాలుని ఏడికి వెళ్లి బురదలో వదిలిపెట్టిది. ఈ దాడిలో బాలుడికి తీవ్రమైన గాయాలు కాగా చికిత్స నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొని వెళ్లి చికిత్స చేపిస్తున్నారు. ప్రస్తుతానికి బాలుడు పరిస్థితి నిలకడగా ఉన్నది. బాలుడు తండ్రి కేలోత్ మోహన్ తెలిపారు. పిల్లలపై దాడి చేస్తున్న కుక్కలపై చర్యలు తీసుకోవాలని బాలుడి తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు.

## గుంతల మయం.. గుండెల్లో భయం



(మొదటి పేజీ తరువాయి...)

రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.ముఖ్యంగా మండలాలను కలిపే లింకు రోడ్లుపై భారీ గుంతల ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లకు గురౌతున్నారు.టేకులపల్లి నుంచి మొదలు పెడితే పెట్రాంచేలక వరకు మరమ్మతులకు నోచుకోక ప్రయాణికుల ఇబ్బందులు, ఏ టైం ఎట్లుంటుందో తెలియక ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని బోడు టేకులపల్లి ప్రధాన రహదారిపై ప్రయాణిస్తున్నాం అని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు గానీ, పంచాయతీరాజ్ శాఖ, సింగరేణి అధికారులు ప్రతినిత్యం వాళ్లు ప్రయాణించే రహదారి ఇదే అయినా పట్టీ పట్టనట్టు నిర్లక్ష్యం వహిస్తున్న సింగరేణి యాజమాన్యం, ఈ అధికారులు గాని సిబ్బంది గాని ఇంత పెద్ద ఎత్తున గుంతల మయంగా మారిన రోడ్డును ఇంత వరకు ఎందుకు పట్టించుకోవటం లేదు ప్రజలు ఆరోపిస్తున్నారు.గిరిజన ప్రజల ప్రాణాలు అంటే పట్టింపు లేదా, ఓట్ల సమయంలోనే ప్రజలు గుర్తుకొస్తారా అని ప్రజా ప్రతినిధులను వారు ప్రశ్నిస్తున్నారు. మంగళ తండా గ్రామ సమీపాన ఏర్పడిన పెద్దగుంట వలన చాలామంది ప్రమాదా బారిన పడ్డారు. ప్రమాద బారిన పడ్డ వారిని చూసైనా అధికారులు చలించడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.ఇదే రూట్ లో భారీ లారీలు తిరుగుతున్న వాటికి సంబంధించిన సింగరేణి సంస్థా కూడా ఈ యొక్క రహదారిని పట్టించుకోకపోవడం హాస్యాస్పదంగా ఉందని గిరిజన గ్రామ ప్రజలు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. గతం కొన్ని రోజుల క్రితం మండలంలోని దాస్ తండా పంచాయతీ దాస్ తండా గ్రామంలో రోడ్డును తొవ్వి నామమాత్రంగా గ్రావెల్స్ పోసి ఆ రోడ్డును అద్దాంతరంగా ఆపివేయడం వలన దాస్ తండా గ్రామ ప్రజలు రోగాల బారిన పడుతున్నారని దాస్ తండా గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని రోడ్డు యొక్క మరమ్మత్తులను, అసంపూర్తంగా ఆగిపోయిన రోడ్డును పూర్తి చేయాలని పలు గిరిజన గ్రామాల ప్రజలు దుమ్ము ధూళితో దగ్గు జలుబు అస్తమా ఇంకా ఇతర రకరకాల వ్యాధులతో మంచాన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య సమస్యలను సింగరేణి విస్మరిస్తుందని అన్నారు.సింగరేణి యాజమాన్యం వస్తున్న దుమ్ము ,దూళి ని ప్రత్యక్షంగా చూసుకుంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు .తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టకపోతే రాకపోకలను అడ్డుకుంటామని గ్రామ ప్రజలు సింగరేణి యాజమాన్యమును హెచ్చరించారు. పంచాయతీరాజ్ శాఖ ఏఈ నవీన్ ని వివరణ కోరగా టేకులపల్లి నుంచి పెట్రాంచెలుక వరకు రహదారి మరమ్మత్తులు, ప్యాచ్ వర్క్ లు సింగరేణి యాజమాన్యం చూసుకుంటుంది అని వారు తెలిపారు. సింగరేణి సివిల్ డీజీఎం రవికుమార్ వివరణ కోరడానికి ఫోన్ ద్వారా సంప్రదించగా ఏటువంటి స్పందన ఇవ్వడం జరగలేదు. ఇలా స్పందించకపోతే ఎలా అని గిరిజన ప్రాంతాలలో నివసించే ప్రజల పరిస్థితి ఏమిటని గిరిజన ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# రజకుల ఇళ్ల స్థలాల్లో వసూల్ రాజాలు..

*చుంచుపల్లి, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మండలం పరిధిలోని చుంచుపల్లి గ్రామపంచాయతీ రామాంజనేయ కాలనీలో ఉన్న సర్వేనెంబర్ 137/1 అనుసరించి అధికారులు రజకులను దృష్టిలో పెట్టుకొని కొంతమేరకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి పట్టాదారు పుస్తకాలను సైతం ఇచ్చారు. ఇళ్లలో పనికి వెళితే గాని పూట గడవని రజకులు ఆర్థిక స్తోమత లేక ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలలో ఇల్లు కట్టుకునే పరిస్థితి కన పడలేదు. దీన్ని అవసరాన్ని ఆసరాగా చేసుకుని కొందరు అదే కులానికి చెందిన లబ్ధిదారుల మంటూ రజకులను నమ్మబలికి రజకుల ఇళ్ల స్థలాల్లో చొరబడ్డారు. ఈ సందర్భంలో కొంత మేరకు రజకులకు కేటాయించిన స్థలాలు ఆక్రమణలకు గురవుతున్న తరుణంలో అర్హులైన లబ్ధిదారులు కోర్టులు ఆశ్రయించారు. ఈ తతంగం అంత కోర్టు వ్యవహారాల్లో ఉన్నప్పటికీ ఆ ప్రాంతంలో ఉన్న రజకుల లబ్ధిదారుల ఇళ్ల స్థలాలలో పాగా వేసి లబ్ధిదారులను బెదిరిస్తూ మేము కమిటీ వేసాము మా కమిటీ మాట వినకపోతే ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలు మాయమైపోతాయని మేము అండగా ఉంటామని లబ్ధిదారులను బెదిరిస్తూ ఒక్కొక్కరి దగ్గర లక్షల్లో వసూలు చేశారు. అంతేకాకుండా స్థానికలుగా ఉన్న రజకులకు ఇళ్ల స్థలాలు కేటాయించకుండా వసులు రాజాలుగా అవతారమెత్తిన ఈ కమిటీ సభ్యులు ఏకంగా ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న రజకులకు గుట్టు చప్పుడు కాకుండా ఒక్కొక్క ప్లాట్ ను 5 లక్షల నుంచి 4 లక్షల వరకు గోప్యంగా విక్రయించినట్లు తెలుస్తుంది. ఇదెక్కడి అన్యాయం అని అడిగిన లబ్ధిదారులకు మా కమిటీ చెప్పిన మాట వినకపోతే సంబంధిత వారికి ఇళ్ల స్థలాలు రావని మీరు ఎక్కడైనా చెప్పుకోవచ్చు అని మాకు రాజకీయ అండదండలు ఉన్నాయని ఇంతకాలం బెదిరిస్తూ పబ్బం గడిపారు. ఈ ఇళ్ల స్థలాల గొడవ కోర్టులో ఉండగా స్థానికేతురలకు ఎలా విక్రయిస్తారని. లబ్ధిదారులు ఎదురు తిరిగారు. అంతేకాకుండా పంచాయతీ పరంగా ఒక్కొక్క ఇంటికి ఇంటి నెంబర్లు కేటాయిస్తూ ఇంటి నెంబర్ల విషయంలో కూడా లబ్ధిదారుల నుంచి బోలెడన్ని డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా విద్యుత్ శాఖకు ఆమ్యాన్యాలు ఇచ్చి విద్యుత్ సరఫరాను కూడా రప్పించారు. ఈ విషయంలో రెవెన్యూ శాఖ విద్యుత్ శాఖ జోక్యం లేకుండా ఎలా వస్తాయ అసలైన రజక లబ్ధిదారులకు జరిగిన అన్యాయంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని.. రజక సంఘం ఆధ్వర్యంలో సంబంధిత జిల్లా కలెక్టర్కు తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు.

### న్యాయం జరిగేంత వరకు పోరాడుతాం...



**సుంకరి అజిత్, రజక సంఘం పట్టణ అధ్యక్షులు**

స్థానికంగా ఉన్న రజకులకు 1985 వ సంవత్సరంలో 137/1 సర్వే నెంబర్లలో సుమారు 80 మంది రజక లబ్ధిదారులకు చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని కేటాయించారు. కేటాయించిన ఇళ్ల స్థలాలలో నివాసాలు ఏర్పరచుకోవడంలో రజకులు ఆర్థిక స్తోమత లేక వెనకబడిపోయారు. దీన్ని అదునుగా భావించి కొందరు రజక కులస్తులు వసూలు రాజాలుగా అవతారం ఎత్తారు. స్థానిక రజకులకు చెందకుండా స్థానికేతరులైన వారికి ఇళ్లస్థలాలు ఇస్తామంటూ లక్షల్లో వసూలు చేసుకోని ముఖం చాటేశారు. కమిటీ పేరు చెప్పి వసూళ్లకు పాల్పడిన పదిమంది సభ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అసలైన రజక లబ్ధిదారులకు న్యాయం చేసేందుకు కృషి చేయాలని రజక సంఘం పట్టణ అధ్యక్షులు సుంకరి అజిత్ జిల్లా కలెక్టర్ ను కోరారు. అసలైన రజిక లబ్ధిదారులకు న్యాయం జరిగేంతవరకు రజక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి కూడా సిద్ధమవుతామని తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారించాలి

*కొత్తగూడెం కలెక్టరేట్ ఫిబ్రవరి 3 ప్రజాజ్యోతి*

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు....ఇలా**

దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ బదిలీ తన భర్త మూడు సంవత్సరాల క్రితం చనిపోయినాని, అతని వృద్ధాప్య పెన్షన్ రద్దు చేయబడినదని వయోభారం వల్ల తనకు పక్షవాతం వచ్చినదని కావున నాకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని చేసుకున్న దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కి ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం పిల్లవాగు గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన చిన్న సన్నకారు రైతులకు ఉన్నటువంటి భూమిలో వర్షం నీటి మీద ఆధారపడి పంటలు పండిస్తున్నామని, వర్షాలు లేకపోవడం వల్ల తమ పొలంలో వేసిన పంటలు మొత్తం ఎండిపోవడం జరిగిందని తమ స్థితిగతులను పరిశీలించి, పొలాల్లో వ్యవసాయ బోర్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఐటీడీఏ పీవో కి ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మండలం రామవరం 10వ వార్డు, 6వ వార్డు మధ్యలో ఉన్న వాగు ( కుంట) యందు వ్యర్థాల వలన గ్రామ ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ అందులో నివసిస్తున్న విషపురుగులు, పాములు, దోమల వలన వచ్చే రోగాలతో అనేక రకములుగా ఇబ్బందులు పడుతున్నామని అట్టి కుంట నందు తుమ్మ చెట్లు ఏపుగా పెరిగి అందులో అసాంఘిక కార్యక్రమాలు,చీకటి సమయంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని కొత్తగూడెం మున్సిపాలిటీ వారికి ఆదేశాలు జారీ చేసి అట్టి కుంటను శుభ్రం చేసి గ్రామ ప్రజలకు దాని వలన వచ్చే రోగాల బారి నుండి కాపాడగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మండలం 36వ వార్డుకు చెందిన అజ్మీర సురేష్ తనకు ఎటువంటి ఉపాధి లేక రోజు కూలి పనులకు వెళ్తున్నానని, ఏదైనా ఎస్టీకి సంబంధించిన స్కీం కింద స్వయం ఉపాధికి ముద్ర లోన్ ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం గిరిజన సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మండలం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సఫాయి బస్తీ నందు గల తమ ఇండ్లపై నుండి విద్యుత్ శాఖ వారు 11 కేవీ హెచ్. టి లైన్ వేసి ఉన్నారని దీనివల్ల తమకు ఏ సమయంలోనైనా ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని ఇండ్లపై ఉన్నటువంటి 11 కేవీ హెచ్ టి లైను వెంటనే తొలగించుటకు చర్యలు తీసుకోగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం విద్యుత్ శాఖ అధికారులకు ఎండాస్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నిల కోడ్ అనంతరం గిరిజన సమస్యలు పరిష్కరిస్తాం

*భద్రాచలం, ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి ):*

ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నడుస్తున్నందున గిరిజనులు అందజేసే వివిధ సమస్యలపై ఆర్జీలను ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం పరిష్కరించడం జరుగుతుందని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో వివిధ సమస్యల గురించి విన్నవించడానికి వచ్చిన గిరిజనుల నుంచి యూనిట్ అధికారుల సమక్షంలో పీవో ఆర్జీలు స్వీకరించారు. అనంతరం పీవో రాహుల్ మాట్లాడుతూ దరఖాస్తులు ఎక్కువగా గిరిజనుల పోడు భూముల పట్టాల కోసం గిరి వికాసం ద్వారా సబ్సిడీపై కరెంటు బోర్లు, మోటార్ల కోసం పోడు భూముల పట్టలు ఆన్లైన్ చేసేందుకు, స్వయం ఉపాధి, జీవనోపాధి కోసం దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ , డీడీ మణెమ్మ, ఆర్సీవో గురుకులం నాగార్జునరావు, ఎసీసీ రవీంద్రనాథ్, ఈఈ ఎస్కో లాస్కర్, ఏపీవో పవర్ వేణు, ఎస్ఎస్పీ ఉదయ్ కుమార్ , రాజేశ్వరి పాల్గొన్నారు.

# తెలంగాణ పట్ల కేంద్రం వివక్షత





**ఇల్లందు, ఫిబ్రవరి 3, ప్రజాజ్యోతి:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రం పట్ల పూర్తిగా వివక్షత చూపారని ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. సోమవారం కేంద్ర బడ్జెట్ కు నిరసనగా టీపిసిసి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి జెకె కార్మికవాడలోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టి నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల అభ్యున్నతికి కాదని, ధనికులను మరింత ధనవంతులుగా చేసే విధంగా ఉందని తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవించకుండా దేశంలో అన్ని రాష్ట్రాలను సమానంగా చూడకుండా మోడీ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడుసార్లు అధికారంలో ఉన్న కేంద్ర సర్కారు పేద, మధ్యతరగతి, గిరిజన ప్రజల అభివృద్ధికి అడ్డుకట్ట వేస్తూ వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంత అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించకుండా ఈ ప్రాంతాన్ని వెనుకబాటు తనానికి చేరువ చేయాలని కుట్రలు చేస్తుందన్నారు. బడ్జెట్ లో తెలంగాణకు నిధులను కేటాయించకపోవడం బిజెపి కుట్రకు నిదర్శనమన్నారు. తెలంగాణ ఎంపీలు తెలంగాణకు జరుగుతున్న అన్యాయం పట్ల స్పందించి వెంటనే రాజీనామా చేయాలని అప్పుడే తెలంగాణ ప్రజలను గౌరవించినట్లుగా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణతో పాటు దేశంలో జరగబోయే అన్ని ఎన్నికల్లో మోడీ సర్కార్ కు ప్రజలు గట్టి గుణపాఠం చెప్పేందుకు సిద్ధం కావాలన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలన్నింటిని ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని బిజెపి కుట్రలను తిప్పికొడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు దమ్మాలపాటి వెంకటేశ్వర రావు, యదలపల్లి అనసూయ, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, కాంగ్రెస్ సీనియర్ నాయకు లు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, శ్రీనివాస్, పట్టణ, మండల అధ్యక్షులు డానియల్, పులి సైదులు, ఐఎటియుసి ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, నాయకులు జాఫర్, పెద్దినేని హరినాథ్ బాబు, పడిదల నవీన్, పింగళి నరేష్, వార రవి, ఉల్లంగి సతీష్, ముక్తి కృష్ణ, గందె సదానందం, అంకెపాక నవీన్, కాకటి భార్గవ్, బండి ఆనంద్, పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు భక్తరామదాసు వారసుల స్వరనీరాజనం

### ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చిన రామయ్య

**భద్రాచలం, ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి ):**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాగ్గేయకార ఉత్సవాల్లో భాగంగా సోమవారం భక్తరామదాసు వారసులు కంచర్ల శ్రీనివాసరావు భజన బృందం సంగీత కచేరి ఆకట్టుకుంది. అలాగే డి నిహారిక, డా యనమండ్ర శ్రీనివాస శర్మ, వాగ్దేవి, వైష్ణవి, బి. లలితా మాధవ్ బృందం నిర్వహించిన సంగీత కచేరి ఆకట్టుకుంది. ఇదిలా ఉండగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారు సోమవారం సందర్భంగా ముత్తంగి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన పూజ, పుణ్యహావచనం, కంకణదారణ, జీలకర్ర బెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనం గావించారు.అదేవిధంగా తల్లాడ మండలం అంజనాపురంకు చెందిన కవిత, శ్రీహరి దంపతులు గోశాల నిర్మాణ పనులకు రూ.58,425 విరాళంగా అందజేశారు.









# అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కాంగ్రెస్

### –కక్ష పూరితంగానే బిఆర్ఎస్ నేతలపై కేసులు

**టేకులపల్లి,ఫిబ్రవరి 03,ప్రజాజ్యోతి :**




తెలంగాణలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మాజీ ఎమ్మెల్యే హరిప్రియా నాయక్ విమర్శించారు . ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలపై అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తోందని ఆరోపిస్తున్నారు. బిఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ ఎంఎల్ఎ కోరం కనకయ్య కాంగ్రెస్ నాయకులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. క్షకపూరిత చర్యలు పాల్పడితే ప్రజలు తిరగబడే రోజు వస్తుందని హరిప్రియ నాయక్ ఆరోపించారు. ప్రజల కోసం ఎమ్మెల్యే కోరం కనకయ్య పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కానీ ఇతర పార్టీల నాయకులపై అక్రమ కేసులు పెడితే ఊరుకోమని, చట్ట పరంగా ఎదుర్కొంటామని ఆరోపించారు. మా నాయకులను పెట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆమె విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్న బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టిన వెనక్కి తగ్గేదే లేదని ప్రజల హక్కుల కోసం ప్రజల పక్షాన నిలబడి ప్రజావాణి నీ వినిపిస్తామని స్పష్టం చేశారు. ఇతర బి ఆర్ఎస్ నాయకులు కెసిఆర్ నాయకత్వంలో నమ్ముకున్న కార్యకర్తల కోసం పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్లా వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడా బాలు నాయక్, చీమల సత్య నారాయణ, బర్మావత్ శివకృష్ణ, బాలకృష్ణ, భానోత్ కిషన్ నాయక్, రైతులు ఆలియా నాయక్, బద్రు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారం జోరు పెంచిన ఖాజా గౌస్



**ఇల్లందు, ఫిబ్రవరి 3, ప్రజాజ్యోతి:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఖల్ ఖాజీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి, ఏఐసీసీ మహిళా అధ్యక్షురాలు అల్కా లంబా గెలుపు కోసం సోమవారం ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎన్నికల కో – అబ్జర్వర్ యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార జోరు పెంచారు. ఖల్ ఖాజీ నియోజకవర్గంలో అల్కా లంబాను ఓటర్లు ఆదరించి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండ అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీపై ఎవరు ఎన్ని కుట్రలు, అసత్య ప్రచారాలు చేసిన ఢిల్లీ ఓటర్లు నమ్మే స్థితిలో లేరని, ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రేమ్ చంద్ చౌహన్, రీమా, శశి, కంచన్, కమలేష్ చౌహన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అందుబాటులో ఫిజియోథెరపీ సేవలు

### ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి,ఫిబ్రవరి 03, ప్రజాజ్యోతి :**

గిరిజన ప్రాంత నిరుపేదలకు ప్రజలకు మెరుగైన ఫిజియోథెరపీ సేవలు అందించాలని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం టేకులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శంకర్ ఫిజియోథెరపీ క్లినిక్ ను ఆయన ప్రారంభించారు. మోకాళ్ళు, కీళ్ళు, చేతులు, కాళ్ళు, జాయింట్లు తదితర నొప్పుల్లో ఫిజియోథెరపీ ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లీనిక్ నిర్వాహకుడు జి.శంకర్, జిల్లా నేత కోరం సురేందర్, ఫిజియో థెరపీ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ జె వెంకన్న, భూక్య సర్దార్, భూక్య చందర్సింగ్, లక్కినేని శ్యామ్, కొత్తగూడెంకు చెందిన ఫిజియోథెరపీ వైద్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## లక్ష డబ్బులు వేల గొంతులు ప్రదర్శనను విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈసంపల్లి కృష్ణ

**అశ్వాపురం ఫిబ్రవరి 3, ప్రజా జ్యోతి**



అశ్వాపురం మండల పరిధిలోని ఎస్సీ కాలనీ నుంచి మొదలుకొని డప్పుల మోతతో ర్యాలీ నిర్వహించారు. అశ్వాపురం టిడిపి సెంటర్ వద్ద మంద కృష్ణ మాదిగ ఆదేశాలనుసారంగా ఈనెల 7న లక్ష డబ్బులు వేల గొంతుకల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈసంపల్లి కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిటికెన పుల్ల, చిర్ర, సంకన డప్పు పట్టుకొని ప్రతి ఇంటి నుండి లక్షలమంది బయలుదేరి హైదరాబాద్ తరలి వచ్చి మాదిగల ఆత్మ గౌరవానికి ప్రతీక అయినా డప్పును ప్రపంచానికి తెలియజేయాలని మంద కృష్ణ మాదిగ తలపెట్టిన ఉద్యమాన్ని ప్రభలం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్దల రామకృష్ణ, చైతన్య,అశోక్, మడిపల్లి రమేష్, నిజాంపల్లి రవి, సందీప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి



## ప్రధాని మోడీకి పాలాభిషేకం



*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి )*

భారతీయ జనతా పార్టీ భద్రాచల మండల కమిటీ సోమవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ రావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బిల్లు సంబంధించి రైతులకు ఐదు లక్షల వరకు క్రెడిట్ రుణాలు, పేదలు చిన్నతరగతి ఉద్యోగులకు 12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు చిన్నా మధ్యతరగతి కుటుంబాలకు ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకొని రావటం జరిగింది అని,చిరు ఉద్యోగులకు ఆదాయపన్ను వర్తింపు విషయాల్లో బడ్జెట్ ఆనందదాయకంగా ఉందని ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు మునిశెట్టి రామ్మోహన్రావు, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పీసీ కేశవ్,భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిసేట్టి నిఖిల్, ఓబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వర్లు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి అన్నం హరీష్,మండల ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్, యువ మార్చా నాయకులు అన్నం సాయి లక్ష్మణ్, మోహన్ కృష్ణ గార్లపాటి శ్రీను, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అక్షరాభ్యాసం





*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి )*

మాఘ శుద్ధ పంచమి రోజున సరస్వతి దేవి పుట్టినరోజు సందర్భముగాశ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యాల యంలో అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత వైభవం గా నిర్వహించారు.ఈ సందర్భముగా 82 మంది విదార్థులకు అక్షరాభ్యాసం చేశారు .ముందుగా అమ్మవారికి అభిషేకము సరస్వతి హోమము ఘనంగా నిర్వహించి తదుప రి అక్షరాభ్యాసంలో పాల్గొన్న విదార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వ హించారు. అనంతరం చిన్నారుల ప్రదర్శనలు అతిధులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమములో చక్రవర్తుల కృష్ణమాచార్యులు, సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ నైక్షణిక ప్రముఖ్ శ్రీ వాత్సవ్, భాస్కర్ రావు, కోడూరి సత్యనారాయణ, మువ్వ దమ యంది , పాల్ రాజ్ ఇంజనేరింగ్ కాలేజ్ చైర్మన్ వరలక్ష్మి, శ్రీమతి కమలా రాజశేఖర్ , శ్రీమతి అన్నపూర్ణ, శ్రీమతి లలిత , రాజశ్రీనివాన్ ఆవుల సుబ్బారావు పాల్గొన్నారు.

# కార్పొరేట్లకు లాభదాయకమైన కేంద్ర బడ్జెట్

**– సిపిఎం ఆధ్వర్యంలో నిరసనగా 2025 బడ్జెట్ పత్రాలు దగ్ధం**

**– సిపిఐ ఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు**

*భద్రాచలం టౌన్,ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి )*



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం కార్పొరేట్లకు లాభదాయకమైన బడ్జెట్ అని,సామాన్యులకు, ఉ ద్యోగులకు, కార్మికులకు, రైతులకు ఏ మాత్రం ఉపయోగం లేదని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు అన్నారు. కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక అంబేద్కర్ సెంటర్లో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. తె లంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో ఎటువంటి నిధులు కేటాయించలేదని, తెలంగాణకు నిధులు కేటాయించకుండా మో డీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల పట్ల ఒకరకంగా, ప్రతిపక్ష పార్టీల పాలిత రాష్ట్రాల పట్ల మరొక రకంగా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు. పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట రామారావు అధ్యక్షతన ఈ కా ర్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పా రెల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు కోరాడ శ్రీనివాస రావు, కుంజ శ్రీనివాస్, చుక్క మాధవ రావు, ఎం.వి.యస్ నారాయణ, డి సతీష్ కుమార్, మురళీకృష్ణ, చాట్ల శ్రీను, ముత్తయ్య పాల్గొన్నారు.

## ఆళ్ళపల్లి మండల ఎంఆర్పిఎస్ నూతన కమిటీ ఎన్నిక

*ఆళ్ళపల్లి. పిబ్రవరి3. ప్రజాజ్యోతి*

ఫిబ్రవరి 7వ తారీఖున జరగబోయే లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమ ప్రచారంఆళ్ళపల్లి మండలం మర్కోడు గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దేపంగి రమణయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ మర్కోడు గ్రామ కమిటీనీ నూతనంగా ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా మర్కోడు అంబేద్కర్ కాలనీలో డప్పుల తోటి వీధివీధిలో ర్యాలీ నిర్వహిస్తూ ఏడవ తారీఖున లక్షల కార్యక్రమం కోసం పోస్టర్ ఆవిష్కరణ చేసి గ్రామస్తులకు తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు హైదరాబాదు మహానగరంలో ఫిబ్రవరి 7న జరగబోయే లక్షల డప్పుల వేల గొంతుల కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రజలందరూ మాదిగ జాతి బిడ్డలు ఏకమై తమ జాతి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకునే విధంగా తమ ఉనికిని తెలియజేస్తూ తెలంగాణ గడ్డమీద మాదిగ జాతి మరియు మాదిగ ఉపకులాలకు రావలసిన న్యాయ మన హక్కులను వారికి వచ్చే విధంగా లక్షల డప్పులతోటి ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరు మాదిగ బిడ్డ సంకన డప్పు వేసుకొని ఎంత ఉన్నత చదువులు చదువుకున్న ఎటువంటి ఉన్నతమైన ఉద్యోగాలను అనుభవిస్తున్న మన జాతి ఐక్యత కోసం ఈ యొక్క మీటింగ్ లో ర్యాలీలో పాల్గొనవలసింది జిల్లా అధ్యక్షులు దెపంగి రమణయ్య పిలుపునిచ్చారు నూతనంగా ఎన్నుకున్నటువంటి ఆల్లపల్లీ మండల అధ్యక్షుడు కండె రాంబాబు ఉపాధ్యక్షులు దొడ్డి రాము ప్రధాన కార్యదర్శి బొమ్మెర ముసలయ్య సహాయ కార్యదర్శి వానపాకల నాయుడు ప్రచార కార్యదర్శి ఇనుముల ఇందు కుమార్ యువసేన కేసరి లాల్ కార్యవర్గ సభ్యులు కొండ వెంకటేశ్వర్లు కండె ప్రవీణ్ బందు మల్లేష్ రెడ్డి రామ్మూర్తి కంచర్ల సందీప్ కీసరి బాబురావు వానపాకుల భాస్కర్, కీసరి సంతోష్ బొమ్మెర సతీష్ మరియు అధికార ప్రతినిధి కీసర శివ మొత్తం గ్రామం మండల కమిటీలు ఎన్నుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గ్రామస్తులు కీసరి కన్నయ్య కేసరి రాములు బొమ్మెర రాములు సత్తనపల్లి నరసింహారావు బొమ్మల ముత్తయ్య.యువత వానపాకుల సాయిరాం బోమేర సతీష్. సాయిరాం బొమ్మరా అనిల్ కుమార్ కీసర అశోక్.పురుషోత్తమ నవీన్ చాపల.సునీల్ దొడ్డి సాయిరాం.దొడ్డి సంతోష్. దొడ్డి హరీష్. బందు బిక్షం. మహిళలు ఇనుముల నరసమ్మ. వెంకటమ్మ బొమ్మెర ఇంద్ర పాల్గొన్నారు.

## పిడియస్ యూ రాష్ట్ర సభలను జయప్రదం చేయండి

**– పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ**

*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి )*




ఫిబ్రవరి 4,5 తేదీలలో భద్రాచలం పట్టణంలో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ కోరారు. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణంలోని బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు అరుణోదయ కళాకారులచే కళ ప్రదర్శన చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజికించుకునేందుకు ప్రతిపక్షంలో ఉండి విద్యార్థుల తరపున గొంతు విప్పిన రేవంత్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ బలోపేతానికి ఏమాత్రం కృషి చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలోని మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు గుర్తించాలని అన్నారు. రాష్ట్రంలో గురుకులాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే అత్యున్నత న్యాయస్థానమే మందలించే స్థితికి మన విద్యా వ్యవస్థ దిగజారిపోయిన స్థితిని ముఖ్యమంత్రి గుర్తించాలన్నారు. సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ 7500 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సంవత్సరం గడిచిన నేటికీ చెల్లించకపోవడం వల్ల పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు పెనుబారంగా మారిందని వారు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాలలో, విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్,టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టు భర్తీ చేయడం వదిలేశారని విశ్వవిద్యాలయాలలో కనీసం సౌకర్యాలు లేకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు.రాష్ట్రంలో దేశంలో అందరికి సమానమైన,నాణ్యమైన ఉచిత విద్య సాధించడానికి పోరాడాలని అన్నారు.ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పి డి యస్ యూ రాజీ లేని పోరాటాల నిర్వహిస్తున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన ఒరవిడితో ముందుకు సాగనున్నామని అన్నారు. ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం ఈనెల 4,5 తేదీలలో భద్రాచలంలో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ, ప్రణాళిక రూపొందించుకొని విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతుందని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలలో సంస్కరణల పేరుతో తీసుకొస్తున్న ముసాయిదా ఫెడరల్ స్ఫూర్తి కి అత్యంత ప్రమాదకరమని అన్నారు. యూనివర్సిటీల వీసీల నియామకం కూడా కేంద్ర ప్రభుత్వమే చేపడుతూ ఉండటం రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని అందుకు ఐక్య పోరాటాలు అవసరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎలుకం వెంకటేష్ స్వయం రాము నూపవాసం బుచ్చిరాజు మడకం వీరస్వామి మిరప జయమ్మ అప్క లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంతపంచమి వేడుకలు

**ఎక్సలెంట్ పాఠశాలలో చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించిన ప్రిన్సిపాల్ లెనిన్**

*అశ్వాపురం,ఫిబ్రవరి 3, ప్రజా జ్యోతి*

మండల పరిధిలోని ఎక్సలెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ ప్రిన్సిపల్ లెనిన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ హిందూ దేవత సరస్వతి గౌరవార్థం అని ఇది వసంత పంచమి ఆగమనానికి సూచించే పండుగ అని జ్ఞానం వాక్కు విద్య, శక్తులే సరస్వతి మాత అని ప్రిన్సిపల్ లెనిన్ విజయ్ కుమార్ విద్యార్థులకు తెలియజేశారు. అలాగనే వసంతం పంచమి వేడుకల్లో చిన్నారులు భక్తి శ్రద్ధలతో, వేద పండితులు మంత్రోచ్ఛార్పణలతో అంగరంగ వైభవంగా అక్షరాభ్యాసం నిర్వహించారు. నూతనంగా చేరిన విద్యార్థినీ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.





# ఆదివాసులకు సబ్సిడీ పథకాలను అందించాలి

**ఏఎస్పి డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లు దొర**

*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి ):*



ఆదివాసులకు సబ్సిడీ పథకాలను స కాలంలో అందించలని ఏఎస్పి డివిజ న్ అధ్యక్షుడు సోందె మల్లు దొర ఐటీడీఏ దర్బారు నందు ఐటీడీఏ పిఓ వినతిపత్రం అందించారు.సోమవారం జరిగిన ఐటీడీఏ దర్బారు నందు ఆదివాసిల సమస్యలతో కూడిన వినతిపత్రం పిఓకి సమర్పిస్తూ ఐటీడీఏ ద్వారా ఆదివాసులకు అందాల్సిన మౌలిక పథకాలు అందిపుచ్చుకోవడంలో ఆదివాసులు ఇంకా వెనుకబాటు తనానికే గురవుతున్నారని, ఐటీడీఏ ద్వారా లబ్ధి పొందాల్సిన పథకాలు ఫలాలు లబ్ధి పొందడంలో విఫలమవుతున్నారని వాపోయారు. అసలైన ఆదివాసులకు దక్కాల్సిన ఐటిడిఏ ఫలాలు నకిలీ ఎస్టీల పాలవుతున్నాయని కొందరు అధికారులు పూర్తిగా ఆదివాసులకు ఐ టి డి ఏ పథకాలు అందించడంలో నిర్లక్ష్యం జరుగుతుందని, ఉద్యోగ విషయంలో కాని, విద్య విషయంలోగా మౌలిక పథకాల విషయంలో కాని నిజమైన ఆదివాసులకు పథకాలు అందేలా కృషి చేయాలని పిఓ ని కోరుకున్నారు.అదేవిధంగా ఆదివాసులు సా గు చేస్తున్న పోడు భూములకు గాని, నీటి సౌకర్యం లేని రెవెన్యూ భూములకు కాని, గిరి వికాసం పథకం కింద పంట బోర్లు అందించి ఆ యొక్క సాగు పంటలకు నిరు అందించాలని కోరుకున్నారు. అదేవిధంగా సాగు చేస్తున్న రెవెన్యూ భూములకు పట్టాగలిగిన పోడు భూములకు ఆదివాసి రైతులు పంట బోర్లు వేయించడానికి అనుమతి ఇవ్వాలని విన్నవించారు. ఈ విషయం పై పిఓ సానుకూలంగా స్పందిస్తూ అన్ని సమస్యలు త్వరలోనే పూర్తి చెయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి కొరస రామచంద్రయ్య, కార్యదర్శి కోరం మురళి,నరేష్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ఆకాంక్షలకు ప్రతిరూపం

**దేశాభివృద్ధి కేంద్ర ప్రభుత్వ లక్ష్యం**

**కేంద్ర బడ్జెట్ తీరే అందుకు నిదర్శనం... కె.వి రంగా కిరణ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్షులు**

*అశ్వారావుపేట, ఫిబ్రవరి 03, ప్రజాజ్యోతి:*





కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా ఆకాంక్షలకు ప్రతిరూపమని, దేశాభివృద్దే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని అందుకు కేంద్ర బడ్జెట్ తీరే నిదర్శనమని భార తీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తూ అశ్వారావుపేట మండల పార్టీ అధ్యక్షులు బండారు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా కె.వి రంగాకిరణ్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు, వ్యవసాయ రంగాన్ని దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ ని రూపొందించారన్నారు. వ్యక్తిగత ఆదాయప్పను 12 లక్షలకు మినహాయింపు ఇవ్వటం శుభ పరిణామం అని దీనివలన ప్రభు త్వానికి వచ్చే ఆదాయం తగ్గుతుందని తెలి సినా మధ్యతరగతి వారికి అండగా ఉండేం దుకే ఇంత సహసోపేత నిర్ణయం తీసుకున్నార న్నారు. ఇటువంటి మంచి బడ్జెట్ ను ప్రవేశపె ట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

రావు, మాటూరి విజయ్, కలకోటి కృష్ణరావు, శ్యామ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వాడబలిజ సేవాసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 3(ప్రజాజ్యోతి )*




సోమవారం వాడబలిజ సేవాసంఘం క్యాలెండర్ ఎం మ్మెల్యే క్యాంపు కా ర్యాలయం నందు రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ ఆధ్వర్యంలో ఎంమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేతుల మిదిగా ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ మాట్లాడుతూ వాడబలిజ కులం ఎంతో ఆర్థికంగా వెనకబడి ఉన్నదని,మా కులానికి వచ్చే సదుపాయలు గౌర్నమెంట్ నుండి అం దడం లేదు అని తెలియచేశారు. అదేవిధంగా కొన్ని రాష్టలో వాడబలిజ కు లం సర్టిఫికెట్ ఇవ్వడం లేదని అన్నారు. ఈ మేరకు స్పందించిన తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మీకు వచ్చే సదుపాలయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ యొక్క సమస్య ను పరిష్కరించే విదంగా చూస్తాను అని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమం లో గగ్గూరి రమణయ్య. తోట మల్లిఖార్జునరావు. గార ఆనంద్,గగ్గూరి రమేష్, తోట ప్రశాంత్ బొల్లె ఆదినారాయణ, అల్లి నరేష్ కొప్పుల నరసింహారావు, ఎర్రవుల ప్రేమ్, గార సాంబాశివరావు, గౌరారపు రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు